క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలని వినతి

కల్వకుర్తి: నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శుక్రవారం మంత్రి కేటీఆర్‌కు ప్రగతిభవన్‌లో వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని మాడ్గుల, ఆమనగల్, వెల్దండ, చారకొండ మండలాలకు సంబంధించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు రూ.27కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

'అడవికి దూరం చేసే కుట్ర'

మన్ననూర్: చెంచులకు అడవిని దూరం చేసేందుకు అధికారులు, పాలకులు కుట్ర చేస్తున్నారని అప్పాపూర్ సర్పంచ్ బాల గురువయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అడవితో పాటు సలేశ్వరం ఉత్సవాలను ప్రతి ఏటా చెంచుల సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కలెక్టర్ ఉత్సవాల విషయంలో స్పందించి చెంచుల నిర్ణయాల మేరకు అధికారులు సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మధుమేహ పరీక్షలు

కల్వకుర్తి: పట్టణంలోని లయన్స్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 16మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సభ్యులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శుక్రవారం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేషు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకం నుంచి రూ.22 లక్షలతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మశన్న, వార్డు సభ్యులు, ఎల్లయ్య, మహేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దండు నర్సింహులు, సురేష్, ఖాజా పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

కల్వకుర్తిరూరల్: ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీఓ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్, మార్చాల గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరుపట్టికను పరిశీలించి మొక్కలకు నీరు పోశారు. ఆయన వెంట ఏపీఓ చంద్రసిద్ధార్థ్ ఉన్నారు.

నియామకం

కల్వకుర్తిరూరల్: ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచించారు. శుక్రవారం మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణకు మండల యూజీవై సేవా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లికి చెందిన రిటైర్డ్ ఏఈ వద్ది విష్ణువర్ధన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎలేని సుధాకర్‌రావు పరామర్శించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

పెంట్లవెల్లి: సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేదలకు మేలు జరుగుతుందని ఎంపీపీ ఉమామహేశ్వరి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన తరుమునిసాబేగం రూ.30 వేలు, రమేష్‌కు రూ.44 వేలు, సాయిసురేష్‌కు రూ.56 వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.రాజేష్, ముచ్చల రామకృష్ణ, రాజు, రైతులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని తైబజార్ వేలాన్ని మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వేలంలో 5 మంది సభ్యులు పాల్గొనగా, పట్టణానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ రూ.25లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ ఏడాది సుమారు రూ.4లక్షల వరకు ధర పెరిగిందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులు, మేనేజర్ రాజకుమారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ వ్యామోహంతోనే ఆరోపణలు

ఉప్పునుంతల: మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ కేవలం పదవీ వ్యామోహంతోనే అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అసత్య ఆరోపణలు చేస్తూ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఉప్పరిపల్లిలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ అనంతప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే విజయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బల్మూర్ మండల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

బల్మూర్: బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తే విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని పోలిశెట్టిపల్లి శివారులోని ఏసీఆర్ గార్డెన్‌లో శుక్రవారం మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పల్లెలు, పట్టణాలు ప్రగతి వైపు పరుగులు పెడుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు భరోసా, రైతు బంధు, ఇంటింటికీ తాగునీరు, ఆరోగ్య లక్ష్మి, కల్యాణలక్ష్మి వంటి పథకాలను ప్రవేశ పెట్టారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికి చేరేలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేనేపల్లి అరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల తిరుపతయ్య, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్య యాదవ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ మాదంశెట్టి వెంకటయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, పార్టీ గ్రామ కమిటీల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అందరి సహకారంతో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుదామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమానికి ప్రభుత్వ విప్ హాజరై మాట్లాడారు. గర్భిణులు, చిన్నారులకు పోషకాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతాభాయి, జెడ్పీటీసీ సభ్యుడు మంత్రియానాయక్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, సీడీపీఓ దమయంతి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధికి సహకారం


పెరుమాళ్లతండాలో మట్టిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ: మండల పరిధిలోని గొల్లోనిపల్లి, మర్రిగుంతతండా, పెరుమళ్లతండా, మైసమ్మపల్లుతండాల్లో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గిరిజన ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. మారుమూల తండాలకు కనీసం రోడ్డు మార్గం కూడ సక్రమంగా లేదన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తండాలకు మట్టిరోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్‌రెడ్డి, కొండల్‌యాదవ్, రమేష్‌నాయక్, మల్లయ్య, చంద్రశేఖర్, జగన్, గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

ఆలయంలో చోరీ.. కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లి దేవాలయంలో గురువారం రాత్రి చోరీకి యత్నించి పట్టుబడిన గ్రామానికి చెందిన గద్దె నర్సింహపై శుక్రవారం దేవాలయం ఈఓ శ్రీనివాస్‌రావు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు. సదరు వ్యక్తి అర్ధరాత్రి ఆలయంలో చొరబడి హుండీని దొంగిలించే యత్నంలో అక్కడ నిద్రిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, వాచ్‌మెన్ వెంకటేష్ పట్టుకొని ఆలయచైర్మన్ రామస్వామి గౌడ్‌కు, ఇతర గ్రామ పెద్దలను పిలిపించి చూపించినట్లు ఈఓ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి


టీడీపీ సభ్యత్వం తీసుకుంటున్న మహిళలు

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంతో పాటు ప్రజలకు వివరిస్తామని టీడీపీ నియోజకవర్గ వర్గ కోఆర్డినేటర్ యాదిలాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని మార్చాలలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తిమ్మయ్య, ఖాజ, భాస్కర్‌గౌడ్, రమేష్ బాబు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: టీడీపీ హయాంలోనే సుస్థిర పాలన సాగిందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోపతయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో టీడీపీ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం రానుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కాశన్న, వెంకటరమణ, సత్యనారాయణ, శ్రీనయ్య, అంజయ్య, భారతమ్మ, లక్ష్మమ్మ, అశోక్ పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్య తీసుకోవాలి

బల్మూర్: మండల కేంద్రంలో పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇంటి స్థలాలను ఆక్రమించుకున్న సర్పంచ్ శివశంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన వితంతు మహిళ నిరుపేద మనెమ్మకు 1997లో ప్లాటు ప్రభుత్వం ఇచ్చింది. దీనితో పాటు పక్కన ఉన్న మరో నలుగురి ప్లాట్లను, రోడ్డును ఆక్రమించారని తెలిపారు. బాధితురాలు ప్రశ్నిస్తే బెదిరిస్తుండటంతో వారు తన వద్దకు వచ్చి గోడు వెళబోసుకున్నారని ఆయన తెలిపారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా సర్పంచ్‌పై చర్యలు తీసుకోక పోవడమేమిటని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధితురాలికి అండగా ఉంటూ సర్పంచ్‌పై చర్యలు తీసుకునే వరకు పోరాడుతుందని ఆయన తెలిపారు.

దుండగులను అరెస్ట్ చేయాలి

తాడూరు: అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్తీక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలం ఇంజమూర్‌లో ఈనెల 28న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, సత్యనారాయణ, బాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య సంఘం, మైనార్టీ సంఘం, అంబేద్కర్ సంఘం, మాల మహానాడు సంఘం నాయకులు శుక్రవారం సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను శిక్షించి అదే స్థానంలో మరొక విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వెంకటరమణ, సత్యనారాయణ, రహీం, ఇస్మాయిల్ , బురాన్, శివాజీ డిమాండ్ చేశారు.

మంత్రి పర్యటనను అడ్డుకుంటాం

కల్వకుర్తిరూరల్: ఎన్నికల్లో హామీలు ఇచ్చి నెరవేర్చని ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు కేటీఆర్ ఆమనగల్ పర్యటనను అడ్డుకుంటామని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమనగల్ ప్రభుత్వ ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా మార్చడంతో పాటు డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేస్తామని మోసం చేశారని ఆరోపించారు. కేటీఆర్ ఆమనగల్ పర్యటనను ఈనెల 3న యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన తెలిపారు.

'కురువలను ఎస్సీలుగా గుర్తించాలి'


దీక్షలో సంఘాల నాయకులు

బిజినేపల్లి: ప్రభుత్వం జారీ చేసిన మెమో 1268 ప్రకారం మాదాసీ కురువ, మాదారి కురువలకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని మాదాసీ మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కురువ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్‌కు నివాళులర్పించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేసీఆర్‌తో పాటు మక్తల్ వచ్చిన కేటీఆర్ సైతం మాదాసీ కురువలకు కుల పత్రాల సమస్యలకు సానుకూలంగా స్పందించి నేటికీ ఆ సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. కార్యక్రమంలో మాదాసీ మాదారి కురువ సంఘం నాయకుడు శ్రీనివాసులు, బాలరాజు, ఆంజనేయులు, పోతుల మల్లేష్, బెన్ని వెంకటేష్, ధర్మయ్య, పర్వతాలు, విష్ణు వీరయ్య, పర్వతాలు, శ్రీశైలం, మల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖర్జూర పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లి, తోటపల్లి, పంజుగుల, లింగసానిపల్లిలలోని ముస్లింలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఖర్జూర ప్యాకెట్లను సమకూర్చారు. శుక్రవారం ఫౌండేషన్ సభ్యులు ముస్లింలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, సురేష్‌గౌడ్, అమీరుద్దీన్, పాష, యూసుఫ్‌బాబ పాల్గొన్నారు.

సలేశ్వరం జాతరను విజయవంతం చేయాలి


వినతిపత్రం ఇస్తున్న హిందూవాహిని సభ్యులు

కందనూలు: సలేశ్వరం జాతరను విజయవంతంగా నిర్వహించాలని హిందూ వాహిని ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ సలేశ్వరం క్షేత్రానికి ఎన్నో వేల మంది భక్తులు ప్రతి ఏటా వస్తున్నా.. భక్తులకు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకపోవడం, నిబంధనలతో పేరిట తొందరగా ఉత్సవాలను ముగించడం చాలా బాధాకరమని అన్నారు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా రోడ్ల మరమ్మతులు, తాగడానికి మంచి నీటి సదుపాయం, అత్యవసర ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, టోల్ చార్జీలు తక్కువ మొత్తంలో తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కో కన్వీనర్ మల్లికార్జున్, అచ్చంపేట పట్టణ ఉపాధ్యక్షుడు ఉదయ్, వివేక్, నిఖిల్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో హుండీని శుక్రవారం ఆలయ చైర్మన్ రామస్వామి గౌడ్, ఈఓ శ్రీనివాస్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల సమక్షంలో లెక్కించారు. హుండీ ద్వార రూ. 82,993 సమకూరినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజల్‌రావు, ఎర్రయ్య, ఆనంద్, మురళీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

బీజేపీ బలోపేతానికి కృషి



బిజినేపల్లి: రాబోయే ఎన్నికల్లో ప్రజల మనస్సు గెలిచి బీజేపీని అధికారంలోకి తేవడానికి బూత్ స్వశక్తికరణ్ అభియాన్ సమావేశాలు ఉధృతంగా నిర్వహిస్తున్నామని నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇళ్ల వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో వివరిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూషయ్య, నారాయణచారి, జాకీర్‌హుస్సేన్, రమేష్‌గౌడ్, జానకీరాములు, తిరుపతిరెడ్డి, వెంకట్రాములు, తిరుపతయ్య, రాము పాల్గొన్నారు.

సకాలంలో రుణ బకాయిలు చెల్లించాలి


చారకొండ పీఏసీఎస్ కార్యాలయంలో..

వెల్దండ: సహకార బ్యాంక్ నుంచి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్దండ పీఏసీఎస్ బ్యాంక్ ద్వారా రైతులకు దాదాపుగా రూ.32కోట్లు అందించామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్‌ముదిరాజ్, నాగులునాయక్, రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నరేష్ ఉన్నారు.

చారకొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటీకి సహకారం అందించాలని చైర్మన్ గుర్వయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయంలో మహాజనసభ సమావేశం నిర్వహించారు. సీఈఓ వెంకటయ్య, డైరెక్టర్‌లు కొండలయ్య గౌడ్, జగన్‌మోహన్, సత్యం, నిర్మల్ రావు, పర్వతాలు, మంజుల, రమేష్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు యాదగిరి గౌడ్ ఉన్నారు.

లింగాల: సింగిల్ విండో ద్వారా రైతులకు మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చైర్మన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సాధారణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటగిరి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

బల్మూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణం కట్టుకోవాలని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులే నేడు గ్రామాల్లో కనిపిస్తున్నాయని, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గ్రూపులను ప్రోత్సహిస్తు గ్రామాల్లో అభివృద్ధిని మరిచారని ఆరోపించారు. అంతకు ముందు మండలంలోని కొండనాగులలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను నిర్వహించి గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ పత్రాలను పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీపతిరావు, సర్పంచ్‌లు శ్రీనువాసులు, మాజీ సర్పంచ్ విష్ణు, నాయకులు జంగయ్య, సుధాకర్‌గౌడ్, కాశన్నయాదవ్, నిరంజన్‌గౌడ్, ఖదీర్, గణపతి, హంక్యా, నారాయణగౌడ్, వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, నసీర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతులకు బ్యాటరీ స్ప్రేయర్ల పంపిణీ


స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

అమ్రాబాద్: మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లిలో శుక్రవారం సూక్ష్మ ఉప పోషణ పరిశోధన విభాగం హైదరాబాద్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల ఉప పథకం ద్వారా 41 మంది రైతులకు బ్యాటరీతో పని చేసే స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు శంకరయ్య, అంజయ్య మాట్లాడుతూ రూ.2.15 లక్షల ఖర్చుతో వీటిని అందజేస్తున్నట్లు, ఒక్కో దానికి రూ.5,500 అవుతుందని వారు తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో అర్హులైన రైతులను ఎంపిక చేసి ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి లక్ష్మమ్మ, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ


పాఠశాలకు బెంచీలు అందజేసిన దాత

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లి ఉన్నత పాఠశాలకు శుక్రవారం దాత ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ రూ.20 వేలు విలువైన 6 బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు అందించే సహాయ, సహకారాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం దాతను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవింద్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సాయిబాబు, గ్రామస్తులు రాజశేకర్‌గౌడ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

తెలకపల్లి: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అంగన్‌వాడీ కార్యకర్త డి.చంద్రకళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్దార్థ మాడల్ స్కూల్‌లో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. దీన్ని నివారించేందుకు చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్‌గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, అక్బరీ, ఇందిరా, ఉపాధ్యాయులు సతీష్‌గౌడ్, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి


ఉపాధ్యాయులైన విద్యార్థులు

తెలకపల్లి: చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలకపల్లి మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్మల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, కరస్పాండెంట్ సురేందర్‌రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, సాయిబాబు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు బ్యాగులు, మెటీరియల్ పంపిణీ చేసిన దాతలు

వెల్దండ: పదో తరగతి విద్యార్థులు పట్టుదల, కృషితో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కొట్ర గ్రామ సేవా సమతి అధ్యక్షుడు రవీందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం కొట్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. కొట్ర ఉన్నత పాఠశాలలో క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వాటర్‌బాటల్, జామెట్రి బాక్స్‌లను పంపిణీ చేశారు.

తెలకపల్లి: మండల పరిధిలోని పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆటలు, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బచ్చన్న, శ్రీనివాసులు, చాందుపాష, మల్లేశ్‌గౌడ్, శేఖరయ్య, లలిత, భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

కోడేరు: మండలంలోని తుర్కదిన్నెకి చెందిన బోయ ఎర్ర బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఊశన్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో విష్ణు, రాములు, వెంకటస్వామి, లాలు, శేషయ్య, శేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సిర్సనగండ్ల బ్రహ్మోత్సవాలు


మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం ఆలయ పూజారులు అభిషేకం, అర్చనాదులు, వేదపారాయణం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు జరిగాయి. రాత్రికి పూలతేరు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డేరం రామశర్మ తెలిపారు. అనంతరం గుట్ట కింద జాతరలో మిఠాయిలు, వివిధ రకాల బొమ్మలను భక్తులు కొనుగోలు చేశారు.

జ్ఞాన సరస్వతి ఆలయ నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన దేవాలయ కమిటీ సభ్యులు

కందనూలు: జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి కమిటీని దేవాలయ శాశ్వత సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకారపు విశ్వనాథం, ఉపాధ్యక్షుడిగా మిడిదొడ్డి పాండురంగయ్య, శివశంకర్, ఆలయ ప్రధాన కార్యదర్శిగా ఎలిమే ఈశ్వరయ్య, కార్యదర్శిగా ఇందుర్తి శ్యాంసుందర్ రెడ్డి, ఆలయ కోశాధికారిగా దొడ్ల ఇందుమతి, సలహాదారుడిగా జటమోని నరసయ్య, గౌరవ అధ్యక్షుడిగా వలిశెట్టి లక్ష్మీశేఖర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా బండారు శ్రీనివాస్ రెడ్డి, లగిసెట్టి వరలక్ష్మి, బాలస్వామి, నారాయణరెడ్డి, హకీం రాజేష్, లలిత, శారదమ్మ రవికుమార్, విట్టలయ్య ఎన్నికయ్యారు.